

కరెంటు బల్బుతో అడ్డా సీలా
వేసిన దృశ్యం

వారి తాతగారైన చిన్నయావారి వేసినటువంటి 'చెక్కరథం' ప్రస్తుతం మన హైదరాబాద్ నగరంలో పబ్లిక్ గార్డెన్‌లో పురావస్తుశాఖ వారి ఆధ్వర్యంలో ఉంది. ముందు భవిష్యత్తులో ఇంకా ఎన్నో అద్భుతాలను సాధించాలని ఉవ్విళ్ళూరు తున్నారు శ్రీ వెంకటేశ్వరా వారి.

— పవన్‌కుమార్ గౌడ్. జి.



## సల్మాన్ విచారం

అమీర్ ఖాన్— సల్మాన్ ఖాన్ ఇద్దరూ కలిసి నటించిన 'అందాజ్ అప్నా అప్నా' రష్ చూసిన సల్మాన్ ఖాన్— అమీర్ ఖాన్ ఈ సినిమాలో నన్ను తినేసాడు. నిజానికి ఇందులో అమీర్ ఎంతో బాగున్నాడు— అంటూ మిత్రుల దగ్గర మొత్తుకుంటున్నాడు.

# వినయం నేర్పిన చదువు

ప్రతి మనిషికీ చదువు ఉండాలి. చదువుతో పాటు సంస్కారమూ ఉండాలి. సంస్కారం లేని చదువు రాణించదు. నేటి రోజుల్లో చాలా మంది చదువుకుంటున్నారు. చదువుకొని పెద్ద పెద్ద ఉద్యోగాలు చేస్తున్నారు. ఇంత చదివినా, పెద్ద పెద్ద ఉద్యోగాలు చేస్తున్నా చాలా మందిలో సభ్యత, సంస్కారము ఉండటం లేదు. సభ్యత మరిచిపోయి, సంస్కార హీనంగా తయారు అవుతున్నారు. ఒకనాడు విద్యరాని వాడు వింత పశువు అన్నారు. నేడు చాలా మంది విద్య ఉండి కూడా పశువుల్లా ప్రవర్తిస్తున్నారు. మునుపటి రోజుల్లో విద్య లేకున్నా సంస్కారము, సభ్యత, గౌరవ మర్యాదలు మెండుగా







వుండేవి. నేడు అవి శూన్యం. అలా శూన్యమయిన వాళ్లలో రామయ్య కొడుకు శేఖర్ ఒకరు.

ఒక కుగ్రామంలో రామయ్య అనే రైతు వుండేవాడు. అతనికి ఇరువురు సంతానం. అమ్మాయి, ఒక అబ్బాయి. అమ్మాయికి కొద్దో గొప్పో కట్నం ఇచ్చి వివాహం జరిపించాడు.

అతనికి ఉన్నది ఒకడే కొడుకు కాబట్టి, ఆ కొడుక్కు పెద్ద చదువులు చదివించి పెద్ద ఆఫీసరుగా చేయాలని అతని కోరిక. అందుకే రాత్రింబవళ్ళు కష్టపడి పని చేయసాగాడు. తను ఒక పూట పస్తులుండీ కూడా కొడుకును చదివించసాగాడు. అప్పులు సప్పులు చేసి కొడుకును పెద్ద చదువులు చదివించాడు. చివరకు ఏమయితే నేం కొడుకు చదువు పూర్తయ్యింది.

హైద్రాబాద్‌లో అతనికి పెద్ద ఉద్యోగం దొరికింది. ఉద్యోగం దొరికిన కొన్ని నెలలకే ఒక కామందు కుమార్తెతో వివాహం జరిగింది. వారిద్దరూ హైద్రాబాద్‌లో సంతోషంగా జీవిస్తున్నారు.

ఒకనాడు రామయ్య తన కొడుకు సంసారం చూద్దామని హైద్రాబాద్ వెళ్ళాడు. అచ్చం పల్లెటూరి రైతు వలె వెళ్ళాడు. రామయ్య వెళ్ళేసరికి కొడుకు ఎవరితోనో మాట్లాడుతున్నాడు. వారు కూడా కొడుకు స్థాయికి చెందిన వారే కావచ్చు అనుకున్నాడు.

రామయ్య లోనికి రావడం గమనించాడు. నాన్నా ఇప్పుడేనా రావడం? అని పలకరించలేదు. చేతిలోని బ్యాగును ఆప్యాయంగా అందుకోలేదు. అలాగే చూస్తూ వుండిపోయాడు. కండ్లు అలాగే చూస్తున్నాయి. నోరు అలాగే మూతపడి వుంది. పాపం రామయ్య ద్వారం వద్ద అలాగే నిలిచి ఉండిపోయాడు.

కొడుకులోనికి రమ్మనడం లేదు. అతని నోరు పని చేయడం లేదు. పైగా తండ్రిని శల్య పరీక్ష చేసాడు. కొన్ని నిముషముల వరకు అలాగే చూస్తూ ఉండిపోయాడు. ఆ తర్వాత తన తోటి వాళ్ళతో మాట్లాడసాగాడు.

రామయ్య మనసు చివుక్కుమంది. కొడుకు మనో వైఖరి పూర్తిగా అర్థమయింది. అంతే అక్కడ ఒక్క ఒక నిముషం అయిన నిలువకుండా ఇంటికి తిరుగు ముఖం పట్టాడు.

అప్పుడే భర్త తిరిగి రావడం చూసి రామయ్య భార్య శాంతమ్మ కంగారుగా అంది. 'ఏమండీ అప్పుడే వచ్చారు. అబ్బాయి ఎలా వున్నాడు' అని అప్రయత్నంగా అడిగింది. 'అబ్బాయికేం నిక్షేపంగా క్షేమంగా ఉన్నాడు. కాని వానికి కంటి చూపే కాని, నోటి మాట లేదు. నన్ను చూడగానే వాని నోరు పని చేయడం మాని వేసింది. కండ్లు మాత్రము అలాగే చూస్తున్నాయి.?

భర్త అన్నదేమిటో శాంతమ్మకు అర్థం కాలేదు. అర్థమయ్యే సరికి కొడుకు ప్రవర్తనకు చాలా బాధపడింది. భర్త— కొడుకు నుండి అవమానపడటంతో ఆమె బాధ వర్ణనాతీతం.

'చదువుకున్న వాని కంటే చాకలి వాడు నయము' అన్న సామెత ఊరకే రాదు. ఇలాంటి వాళ్ళను చూసిన తర్వాతనే ఆ సామెత వచ్చింది.

— కె. మధుసూదన్.